


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి



మంగళవారం 10 ఫిబ్రవరి 2026 6 పేజీలు




# షూ..గప్ చుప్



- మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెర
- చివరి రోజు హోరాహోరీ ర్యాలీలు
- 24 గంటల ముందే ప్రచారం ముగింపు
- ప్రలోభాలకు రంగం సిద్ధం

**సూర్య ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్ మున్సిపాలిటీలలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి రోజు తీవ్ర ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. ప్రధాన రాజకీయ పార్టీలు వందలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీలు, గడపగడప ప్రచారాలతో పట్టణాన్ని హోరెత్తించాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ వార్డుల్లో అభ్యర్థులు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేశారు. ఎన్నికల నియమావళి ప్రకారం పోలింగ్‌కు 24 గంటల ముందు ప్రచారం ముగియడంతో, చివరి నిమిషం వరకు ప్రచార జోరు కొనసాగింది. ప్రచారం ముగిసిన వెంటనే పట్టణంలో 'షూ... గప్ చుప్' వాతావరణం నెలకొంది. 2లో

## పట్టణ అభివృద్ధికి బాధ్యత తీసుకుంటా

### - పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**సూర్య భీమ్‌గల్**

భీమ్‌గల్ పట్టణ అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో నిర్వహించిన ప్రచార సభలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు. భీమ్‌గల్ అభివృద్ధిలో భాగంగా రూ.365 కోట్లతో టెంపుల్ కారిడార్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. గతంలో నియోజక వర్గానికి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. రాష్ట్ర సంపదను కేసీఆర్ కుటుంబం దోచుకుందని ఆరోపించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం 11 ఎకరాల భూమి విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. లింబాద్రి గుట్టలో రూ.8 కోట్లతో గెస్ట్ హౌస్ నిర్మాణం జరుగుతోందన్నారు. జిల్లాకు ఇంజనీరింగ్, వ్యవసాయ కళాశాలలను తీసుకువచ్చామని చెప్పారు. మూడేళ్లలో భీమ్‌గల్ మండలానికి సరికొత్త రూపురేఖలు (మిగతా 2లో)



## మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత నోడల్ అధికారులతో మినీ సమావేశం మందిరం లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం నిర్వహించారు. డిస్ట్రిబ్యూషన్, పోలింగ్ , కౌంటింగ్ ప్రక్రియల పై సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, బిచ్కుంద, బాన్సువాడ లలో నిర్వహించనున్న ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన పోలింగ్ సిబ్బంది పంపిణీ (డిస్ట్రిబ్యూషన్), పోలింగ్ నిర్వహణ , ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) ప్రతి దశను పూర్తి పారదర్శకతతో, చట్టబద్ధంగా ,లోపాలు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. పోలింగ్ , కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ర్యాంపులు, మరుగుదొడ్లు, షామియానా వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా కల్పించాలని ఎన్నికల నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. పోలింగ్ సామగ్రి (మిగతా 2లో)

## కామారెడ్డి, నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేస్తుంది

### - ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీషబ్బీర్, మహిళ కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసి న సందర్భంగా, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వం, పాలనపై ప్రజల్లో ఉన్న భారీ సానుకూలతతో కామారెడ్డి, నిజామాబాద్‌లలో కాంగ్రెస్ స్పష్టమైన మెజారిటీ సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన కేవలం రెండేళ్లలోనే చూపిన అభివృద్ధి,పాలనా రికార్డు వల్ల కాంగ్రెస్ పార్టీకి అఖండ మద్దతు లభిస్తోందని అన్నారు. క్షేత్రస్థాయిలో స్పంద న అద్భుతంగా ఉంది. దాదాపు రెండు వంతుల మెజారిటీ దిశగా మేము వెళ్తున్నాం అని ఆయన ప్రకటించారు. కామారెడ్డిలోని 49 (మిగతా 2లో)



# షూ... గప్ చుప్



**సూర్య ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఇప్పటివరకు ఊరంతా మారుమోగిన మైక్‌సెట్‌లు, ర్యాలీలు ఒక్కసారిగా ఆగిపోవడంతో ఎన్నికల అసలు పోరు పోలింగ్ బూత్‌ల వద్దకు చేరుకుంది. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ బుధవారం (11-02-2026) నిర్వహించను న్నట్లు ఎన్నికల అధికారులు ఇప్పటికే ప్రకటిం చారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని సిబ్బందిని నియమిం చారు. సున్నిత ప్రాంతాల్లో భద్రతా బందోబస్తు కట్టుదిట్టం చేయడానికి పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రచారం ముగిసిన అనంతరం అభ్యర్థులు తమ తమ వ్యూహాలను మార్చుకుని ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. పార్టీ శ్రేణులు ఓటర్లను పోలింగ్ రోజున బూత్‌లకు తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటివరకు హోరాహోరీగా సాగిన ఎన్నికల ప్రచారం ముగియడంతో ఓటర్ల తీర్పు ఏమిటనే ఉత్కంఠ పట్టణంలో నెలకొంది. పోలింగ్ అనంతరం ఎవరు పైచేయి సాధిస్తారన్న దానిపై రాజకీయ వర్గాల్లో చర్చలు జోరుగా కొనసాగుతున్నాయి. ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు అభ్యర్థులు, పార్టీ నాయకులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

## అవినీతిరహిత మున్సిపల్ కార్పొరేషన్ ను తీర్చిదిద్దడమే నా బాధ్యత

**- 60 డివిజన్లో బిజెపి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి రహిత ఇందూరుగా ప్రజలు ప్రజలు మార్చుకోండి**


**సూర్య ఇందూరు**



మన ఇందూరు.. మన మేయర్ నినాదంతో ప్రచారంలో ముందుకు వెళ్తున్న భారతీయ జనతా పార్టీ నీ ఈనెల 11న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఇందూరు ప్రజలు బిజెపి పార్టీకి మద్దతు పలికి ఓటు వేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. అలాగే అవినీతి రహిత నిజామా బాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను తీర్చిదిద్దరమే నా ప్రధాన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. 60 డివిజన్లలో భాజపా పార్టీ నుండి కార్పొరేటర్ గా పోటీ చేస్తున్న తమ అభ్యర్థులను ఇందూరు ప్రజలు తమ ఓటు అనే ఆయుధం ద్వారా కమలం పువ్వుకు ఓటు వేసి తమ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే గారు కోరారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అప్పటి ఎమ్మెల్యే కమిషన్లు కాంట్రాక్టర్లతో రియల్ ఎస్టేట్ ముసుగులో అర్బన్ నియోజకవర్గం లోని వేలాది కోట్ల రూపాయలు విలువచేసే భూములను అప్పటి ఎమ్మెల్యే తన అనుచరులు కబ్జా చేసి అక్రమ సంపాదన ధ్యేయంగా పెట్టుకున్నారని విమర్శించారు. ఇక రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఎన్నికల ముందు ఇచ్చిన ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలలో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం తప్ప మిగతా ఏవీ కూడా చేయలేని అసమర్థత 420 ప్రభుత్వమని విమర్శించారు. అలాగే 400 హామీలతో రాష్ట్రాన్ని మార్పు దశగా తీసుకువెళ్తామంటూ ఎన్నికల ముందు ప్రగల్ బాలు పలికిన కాంగ్రెస్ సర్కార్ ఎలాంటి మార్పు చేయగానే అసమర్థత ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. అందుకే ఈ 11న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మెజార్టీ స్థాయిలో బిజెపి అభ్యర్థులను గెలిపించి మున్సిపల్ కార్పొరేషన్ పై బిజెపి జెండా ఎగరవేద్దామని ఇందులో ఏమాత్రం అతిశయోక్తి లేదన్నారు.

## 42వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేశ మహేష్ విజయం ఖాయం...

**సూర్య ఇందూరు**



నిజామాబాద్ నగరంలో 42 వ డివిజన్ లో గడపగడప కు తిరుగుతూ ప్రచారం చేస్తూ జోరుగా సాగుతున్నారు.ఈ ప్రచారానికి ముఖ్య అతిథిగా నుడా చైర్మన్ కేశ వేణు , మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు నుర్ ఉద్దీన్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని జోరుగా ర్యాలీ ప్రచారం కొనసాగించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి కేశ మహేష్ మాట్లాడుతూ.. తమను ఆశీర్వదించి ఆశీస్సులు అందించాలని చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వస్తున్న అధికార పార్టీ నాయకునీకి వార్డు పెద్దలు,ఓటరు లు,వార్డు సభ్యులు ఒక అవకాశం కల్పించాలని కోరారు.అభివృద్ధి ధ్యేయంగా నూడా చైర్మన్ కేశ వేణు సహకా రంతో వార్డును అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్దాం అని అందుకు వార్డు పెద్దలు,మహిళలు, యువకులు సహకరించి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరా రు నుడా చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ... నగర అభివృద్ధికై అందరూ కలిసి రావాలని, అధికార పార్టీ అభ్యర్థి కేశ మహేష్ ను గెలిపిస్తే అభివృద్ధి పరుగులు పెడుతుందని చెప్పారు.మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో సమస్యలు అన్ని పరిష్కరిస్తామని,నగర అభివృద్ధికి ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నా మని, నిజామాబాద్ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అని తెలిపారు. నగరం లో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటు ఒదని ఆయన ధీమా వ్యక్తం చేశారు.మీ అమూల్యమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగి స్తోందని తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజలకు సేవ చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.ప్రధానంగా రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తూ సాగుకు అవసరమైన ఆర్థిక భద్రతను కల్పిస్తోంది. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రవేశపెట్టి వారికి అయ్యే ఖర్చులను తగ్గించింది.పేద కుటుంబాలకు ఉపశమనం కలిగించేలా ఉచిత విద్యుత్,రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తూ గృహ వ్యయాన్ని తగ్గిస్తోంది .అదేవిధంగా రేషన్ కార్డులు జారీ చేసి సన్న బియ్యం పంపిణీ చేస్తూ ప్రతీ పేదవాడికి కడుపు నిండా భోజనం పెడుతుందని అన్నారు. యువ తకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేసి ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టింది .విద్య, వైద్యం రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులను బలోపేతం చేస్తోంది.ఆరోగ్య ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు. అలాగే దళితులు, బీసీలు, ఎస్టీలు, మైనారిటీల సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తూ అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తోందని చెప్పారు.42వ వార్డు అభ్యర్థి కేశ మహేష్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని వార్డు ప్రజలను, కోరారు.ఈ ప్రచార కార్యక్ర మంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నుర్ ఉద్దీన్,సోహెల్ ఖురేషి, సల్మాన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ మునిసిపల్ ఎన్నికలలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రచారం



**సూర్య బోధన్**

బోధన్ మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి సోమవారం 6,5 వార్డులలో ప్రచారం నిర్వహించారు. 6వ వార్డు అభ్యర్థి జహీర్, 5వ వార్డు అబ్యర్థి అహ్మద్‌లను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తూము శరత్‌రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు ఆయా వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి బాధ్యత తీసుకుంటా

(మొదటి పేజి తరువాయి)

తీసుకొస్తామని, అన్ని హంగులతో అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని హామీనిచ్చారు.కాంగ్రెస్ అడ్డాగా నిలుస్తుందని పేర్కొన్నారు. పదేళ్ల పాలనకు, ప్రస్తుత ప్రజాపాలనకు మధ్య తేడా ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం నుంచి సన్న బియ్యం వరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.కేసీఆర్ లా గాలి మాటలు చెప్పే సంప్రదాయం తమది కాదని, ఇప్పటికే రూ.24 వేల కోట్ల రుణమాఫీ చేశామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జీ సునీల్, డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు అన్వేష్ రెడ్డి, అనిల్ కుమార్, పీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్, మానాల మోహన్ రెడ్డి, రమేష్, వేణు యాదవ్, లక్ష్మణ్, కన్నె సురేందర్, పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు,తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి, నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేస్తుంది:

(మొదటి పేజి తరువాయి)

వార్డులకు గాను 45 వార్డుల్లో పర్యటించి, ప్రతిరోజూ 12 వార్డుల్లో ముమ్మరంగా సమావేశాలు నిర్వహించామన్నారు. 10 ఏళ్ల పాలనలో ఏమీ చేయని వారిని, ఎన్నికైన తర్వాత కనిపించకుండా పోయిన వారిని ప్రజలు తిరస్కరిస్తున్నారని ఆయన అన్నారు. ఇందులో ఇందిరా గాంధీ స్టేడియంలో ఇండోర్ స్టేడియం (రూ. 8 కోట్లు), అండర్ గ్రౌండ్ విద్యుత్ సబ్ స్టేషన్లు, గోదావరి తాగునీటి సరఫరా పెంపు (మార్చి చివరి నాటికి 10 ఎంఎల్ డీ)"వరదల్లో ప్రజలు చనిపోతుంటే.. 'వరదలు వస్తుంటాయి, ప్రజలు చనిపోతుంటారు' అని మాట్లాడటం బాధ్యతారాహిత్యం. బాధ్యత గల నాయకులు మాట్లాడే తీరు ఇది కాదు.అలాగే, అభివృద్ధి పనులపై బీజేపీ ఎమ్మెల్యే ఆసక్తి చూపడం లేదని, సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు.పదేళ్ల కాలంలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను బీఆర్ఎస్ మోసం చేసిందని మండిపడ్డారు. అంతర్గత అంచనాల ప్రకారం.. కామారెడ్డిలో కాంగ్రెస్ 32 నుండి 35 వార్డులను గెలుచుకుని, సొంతంగా మున్సిపాలిటీని కైవసం చేసుకుంటుం దని షబ్బీర్ అలీ జోస్యం చెప్పారు. కులమతాల రాజకీయా లకు తావు లేకుండా, నిజమైన అభివృద్ధిని కాంక్షించి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ఆయన ఓటర్లను కోరారు.

## మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజి తరువాయి)

పంపిణీ సమయంలో చెక్‌లిస్టుల ప్రకారం సరైన పరికరాలు అందజేయాలని, పోలింగ్ రోజున ఓటర్లకు ఇబ్బందులు లేకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా , గట్టి బందోబస్తు ఏర్పాట్లు ఉండేలా చూడాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్సులను భద్రతతో స్ట్రాంగ్ రూంలకు తరలించి, కౌంటింగ్ రోజున నిబంధనల ప్రకారం ఓట్ల లెక్కింపు జరగాలని స్పష్టం చేశారు.కౌంటింగ్ హాలులో టేబుల్ ఏర్పాటు, కౌంటింగ్ సిబ్బంది ఏర్పాట్లు, భద్రత చర్యలు, త్రాగునీరు ,కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బ్యారికేడ్లు వంటి భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని, కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులంతా బాధ్యతతో పనిచేసి ఎన్నికలను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమొహాన్, వివిధ శాఖల నోడల్ అధికారులు, పాల్గొన్నారు.

### ఓటింగ్ కోసం 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చు

**- కలెక్టర్**

**సూర్య ఇందూర్**

ఈ నెల 11న జరగనున్న నిజామాబాద్, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకు నేందుకు పోలింగ్ కేంద్రాలకు వచ్చే సమయంలో 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని తమ వెంట తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్, బ్యాంక్ పాస్ బుక్, కార్మిక మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్, లేబర్ గుర్తింపు కార్డు, ఇండియన్ పాస్‌పోర్ట్,ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వంచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు,ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు, దివ్యాంగుల గుర్తింపు కార్డు తదితర వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని కలెక్టర్ కోరారు.

# ప్రజలు స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-ఎల్లారెడ్డిలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్న - డి.ఎస్.పి, శ్రీనివాసరావు ఆర్డీవోపార్థ సింహారెడ్డి**

**సూర్య ఎల్లారెడ్డి**



మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఎస్పీ శ్రీనివాస్ రావు, ఆర్డీఓ పార్థ సింహారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ నుండి డీఎస్పీ శ్రీనివాసరావు స్థానిక గాంధీ చౌక్ మీదుగా అంబేద్కర్ చౌక్ బస్టాండ్ డైలీ మార్కెట్, పెద్ద మజీద్ నుండి పోలీసు బలగాలతో కలిసి ఎల్లారెడ్డి పట్టణంలోనీ పలు వార్డుల్లో, గండిమసానిపేట లింగారెడ్డి పెట్, శివారు గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకునేలా వారిలో నమ్మకం కలిగేలా పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతీ ఒక్కరు సహకరించాలన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా స్థానిక పోలీసులతో మరియు అదనపు పోలీస్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు చెప్పారు. సమస్యాత్మక వార్డులపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. అల్లర్లు సృష్టించాలని చూస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఎన్నికల్లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువుల అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని, రూ.50వేల నగదు కంటే ఎక్కువ తీసుకవెళ్తే సీజ్ చేసి జిల్లా గ్రీవియెన్స్ కమిటీకి అందజేస్తామని పేర్కొన్నారు. ప్రజలు యాభై వేల కంటే ఎక్కువ నగదు తీసుకవెళ్తే దానికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలన్నారు. లేని పక్షంలో సీజ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ , సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్,, తో పాటు నాలుగు మండలాల ఎస్సైలు బొజ్జా మహేష్,, మున్సిపల్ కమిషనర్ మహేష్, తాసిల్దార్ ప్రేమ్ కుమార్ తో పాటు , పోలీస్ బలగాలు, సాయుధ బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలో సోమవారం ఎంపీడీవో బాలకృష్ణ యెల్లారెడ్డిపల్లి, గుండారం గ్రామాలను సందర్శించారు. వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక, లబ్ధిదారుల ఎంపిక, మౌలిక వసతుల కల్పనపై వివరాలు తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఏఈఈ ఎంబీ ఇంట్రా, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, జీపీ బాడీ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అడ్డు తగిలితే సహించేది లేదు

**సూర్య మోపాల్**



డిచ్ పల్లి మండలంలోని దేవనగర్ గ్రామ పంచాయితీలో నూతన పాలక వర్గం అభివృద్ధి పనులు చేస్తుంటే కొందరు అనవసర ఆరోపణలు చేసి అడ్డుపడుతు న్నారని వార్డు సభ్యులు, సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేసారు.గ్రామస్థులు సాబీర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు సమావేశమై పలు అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మాణాలు చేశారు. ఉపాధి హామీ కూలీల మెట్ నియామకం పై కూడ వార్డు సభ్యులు అంగీకారంతో తీర్మానించి పై అధికారులకు పంపించారాని తెలిపారు. ఒక కుటుంబం వారు తమకు కావలిసిన వ్యక్తినే నియమించాలని పట్టు బట్టి, వార్డు సభ్యులకు, గ్రామపంచాయితీ కార్యదర్శికి దుర్భషలాడి, ఫర్నిచర్ ధ్వంసం చేయడానికి పాల్పడ్డారని వార్డు సభ్యులు, గ్రామ సర్పంచ్, ఎంపీడీవోకు, ఎంఆర్వోకు పిర్యాదు చేసారు.

## సేవా కార్యక్రమాలలో దూసుకుపోతున్న బీర్కూర్ లయన్స్ క్లబ్

**సూర్య,బీర్కూర్**



సేవా కార్యక్రమాల్లో బీర్కూర్ లయన్స్ క్లబ్ డివిజన్ స్థాయిలో ముందు నిలవడం గొప్ప గౌరవంగా ఉందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సితాలే రమేష్ తెలిపారు. బోధన్ డివిజన్ పరిధిలోని కమ్మ సంఘం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సేవ సమ్మేళనంలో భాగంగా బీర్కూరు లయన్స్ క్లబ్ మొదటి స్థానంలో నిలిచినందుకు లయన్స్ క్లబ్ సభ్యులకు తెలుగు సిటీ నటుడు కోటేశ్వర రావు చేతులమీదుగా సన్మానం నిర్వహించారు. అత్యధికంగా 18 అవార్డ్సు రావడం ఎంతో గర్వకారణం అని ఆయన తెలియజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ రాబోవు రోజులలో బీర్కూర్ లయన్స్ క్లబ్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడమే ధ్యేయంగా పనిచేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ పావులూరి వెంకటేశ్వరరావు, లయన్స్ ఇంటర్నేషనల్ అధినేతలు బాబురావు, లయన్స్ క్లబ్ బోధన్ హాస్పిటల్ బసవేశ్వర్, లయన్స్ కార్యదర్శి జెట్టి రవీందర్, ట్రెజరర్ మేకల గాలయ్య, జోన్ చైర్మన్ సంతోష్, సీనియర్ లయన్స్ అశోక్, అప్పారావు, సంతోష్ సాయి కృష్ణ, కార్తీక్ పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య రాకుండా సమయపాలన పాటించాలి

**సూర్య రెంజల్**



గ్రామంలోని ప్రజలకు త్రాగునీటి సమస్యను రాకుండా ఉదయం- సాయంత్రం వేళలో సమయపాలన పాటించాలని సర్పంచ్ షేక్ గియాసుద్దీన్ అన్నారు. రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు అవసరమయ్యే త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఉదయం సాయంత్రం వేళలో సమయం పాలనను పాటించాలని మరియు పారిశుద్ధ్యం లోపం లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. పలు అభివృద్ధి పనులకు తీర్మానాలను చేపట్టారు. సీసీ డ్రైనేజీలు నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం, సిబ్బంది సమయపాలన నిర్ణయం, మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేపట్టాలని సమావేశంలో పాలకవర్గ సభ్యులతో కలిసి తీర్మానాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగేష్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఆరోగ్య సూపర్వైజర్ మాలంబి, కారోబార్ సాజిద్, వార్డు సభ్యులు, ఆరోగ్య,అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ప్రచారాన్ని నిర్వహించిన మండల బిఆర్ఎస్ నాయకులు

**సూర్య- బిక్కనూర్**



మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు సోమవారం పట్టణంలోని 33 వ వార్డు పార్టీ అభ్యర్థి కుంభాల రవి యాదవ్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చకపోవడంతో ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉందని, బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుడిసె యాదగిరి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మధుమోహన్ రెడ్డి, తిప్పాపూర్ మాజీ సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకట్ రెడ్డి, నాయకులు వాసు యాదవ్, సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.

## దేశవ్యాప్త సమ్మె గోడపత్రుల

**- ఆవిష్కరణ (టియుసీఐ) ఆధ్వర్యంలో**

**సూర్య బాల్కొండ**




ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ ఆధ్వర్యంలో బస్సపూర్ ఀ రోడ్డు (కిసాన్ నగర్) లంగర్ బీడీ కంపెనీలో గోడపత్రుల ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ రాష్ట్ర కార్యదర్శి ఎం ముత్తన్న మాట్లాడుతూ కార్మికులు సాధించుకున్నటువంటి 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం జరిగింది ఈ 4 చట్టాల ద్వారా కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాల్సిన బాధ్యత నుండి యాజమాన్యం చట్టబద్ధంగా తప్పించుకునేందుకు మార్గాలు సృష్టించారని కనీస వేతనాలకు బదులుగా ఫ్లోర్ లెవెల్ కనీస వేతనం అమలు చేయనున్నట్లు లేబర్ కోడ్లలో పేర్కొన్నారని ఇది అమలు అయితే రోజుకు 178 రూపాయల వేతనం నెల వేతనం 4628 రూపాయలు తక్కువ కాకుండా ఏ రాష్ట్రంలో ఇవ్వకూడదు అంటున్నారు ఇది అమలు అయితే ప్రస్తుతం కార్మికులు అదనంగా పొందే వేతనాల్లో భారీ కోతలు తప్పవని వారు తెలియజేశారు అదేవిధంగా కార్మికులు 8 గంటల పని దినాన్ని 10 గంటలు 12 గంటలు చేస్తూ చట్ట సవరణ చేయడం జరిగిందని అంతేకాకుండా ఈ లేబర్ కోడ్ ఈ ఎస్ఐ,పిఎఫ్, గ్రాట్యూటీ పెన్షన్ ప్రసూతి ప్రయోజనాలను మింగేస్తాయని వారు అన్నారు కాబట్టి తక్షణమే ఈ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని లేని పక్షంలో కార్మిక సంఘం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించారు కాబట్టి 12 ఫిబ్రవరి 2026 నాడు జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక రంగానికి వారు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టియుసీఐ ఏరియా నాయకులు ఎండి నజీర్ నిమ్మల నిఖిల్ లలిత లావణ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**- మండల వైద్యాధికారి**

**సూర్య- బిక్కనూర్**




విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, మండల వైద్యురాలు దివ్య విద్యార్థులకు సూచించారు. సోమవారం మండలంలోని సిద్ధి రామేశ్వర్ నగర్ గ్రామ శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల మరియు పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి అవసరమున్నవారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భోజనం చేసేటప్పుడు చేతులను శుభ్రంగా కడుక్కొని భోజనం చేయాలని, ఏవైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే స్థానిక ఆరోగ్య ఉప కేంద్రంలో సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రఘు, వైస్ ప్రిన్సిపల్ కిషన్,హెల్త్ సూపర్వైజర్ రాజు, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఏఎన్ఎం యాదమ్మ, ఆశా కార్యకర్త నీలిమ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఒక వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష

**సూర్య రెంజల్**

మద్యం తాగి న్యూసెన్స్ చేసిన వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళితే రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన వడ్డెర రాజు అనే వ్యక్తి మద్యం తాగిన మైకంలో గ్రామపంచాయతీ ముందు న్యూసెన్స్ చేస్తూ ఉండడంతో ఆయన భార్య మరియు గ్రామస్తులు నచ్చజెప్పినప్పటికీ వినకపోవడంతో, పోలీసులకు సమాచారం అందించడంతో తాగిన మైకంలో ఇష్టం వచ్చినట్లు న్యూసెన్స్ చేయడంతో అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కోర్టులో హాజరు పరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి శ్రీ శేష తల్ప సాయి వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్షను విధించడంతో తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో ఈ నెల 11 న పోలింగ్, 13 న కౌంటింగ్ సందర్భంగా సెలవు

## - కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ మేరకు కామారెడ్డి జిల్లాలో 2026లో నిర్వహించనున్న మునిసిపాలిటీలకు 2వ సాధారణ ఎన్నికల సందర్భంగా ఓటర్లకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం సెలవులు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం తెలిపారు.పోలింగ్ తేదీ 11.02.2026 (బుధవారం) కాగా, ఓట్ల లెక్కింపు 13.02. 2026 (శుక్రవారం) నిర్వహించనున్నట్లు తెలిపారు.పోలింగ్ రోజున కామారెడ్డి, యెల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద మునిసిపల్ ఎన్నికల నోటిఫైడ్ ప్రాంతాలలోని



అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలకు ప్రభుత్వ సెలవు ప్రకటించబడిందన్నారుపోలింగ్‌కు ముందు రోజు 10.02.2026 పోలింగ్ రోజు 11.02.2026 నాడు పోలింగ్ ప్రయోజనాల కోసం వినియోగించే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు స్థానిక సెలవు వర్తిస్తుందని తెలిపారు.అలాగే ఓట్ల లెక్కింపు కోసం వినియోగించే విద్యా సంస్థలకు 12.02.2026, 13.02.2026 నాడు స్థానిక సెలవు ప్రకటించినట్లు తెలిపారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కర్మాగారాలు, సంస్థల ఉద్యోగులకు పోలింగ్ రోజున స్థానిక సెలవు మంజూరు చేయడంతో పాటు దుకాణాలు, వాణిజ్య సంస్థల ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు కల్పించాలని సూచించారు.సంబంధిత అధికారులు ఈ ఆదేశాలను కఠినంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# కన్నుల పండువగా సచ్చిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### - త్రిలింగేశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజలు
### - చిన్న ఆత్మకూరు చిన్నారులకు సేవా కార్యక్రమాలు

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండలంలోని చిన్న ఆత్మకూరు గ్రామంలో సోమవారం ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి-పవిత్ర దంపతుల కుమారుడు సచ్చిత్ రెడ్డి, జన్మదిన వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. 28 సంవత్సరాలు పూర్తి చేసుకుని 29వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి తాండూర్ త్రిలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులచే అభిషేకం చేయించి దైవ ఆశీస్సులు పొందారు.అనంతరం చిన్న ఆత్మకూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులు, విద్యార్థుల మధ్య సచ్చిత్ రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు కుర్చీలు, విద్యార్థులకు భోజనం ప్లేట్లు, షూలను పంపిణీ చేశారు. సేవా భావంతో చేపట్టిన ఈ కార్యక్రమం అందరి మనసులను ఆకట్టుకుంది. సచ్చిత్ రెడ్డిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు ఆశీర్వదించి మరెన్నో జన్మదిన వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అనిత లచ్చయ్య, ఉపాధ్యాయులు కల్యాణి, రాజ్యలక్ష్మి, సురేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ సంగయ్య, వార్డు సభ్యులు, నాయకులు విజయ్ కుమార్, పిరారెడ్డి, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరి సాగులో ఆధునిక పద్ధతులపై అవగాహన

**సూర్య వేల్పూర్**




వేల్పూరు మండలం పడగల్ గ్రామశీ వీడిసి భవనంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రైనర్ ప్రేమలత రైతులకు వరి సాగులో ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తడి-పొడి విధానం ద్వారా యాజమాన్యం, నేరుగా వరి విత్తడం, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం వంటి పద్ధతులను వివరించారు. నూతన సాగు పద్ధతులను అనుసరించడం వలన పెట్టుబడి తగ్గడమే కాకుండా, కూలీల ఖర్చు సుమారు ఎనిమిది వేల రూపాయల వరకూ ఆదా అవుతుందని, సాగు సమయం తగ్గిపోతుందని పేర్కొన్నారు. అలాగే నీటి వినియోగాన్ని నియంత్రించుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, చీడపీడల నివారణ సులభతరం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఏరియా మేనేజర్ మమత ,కమ్యూనిటీ ఫెసిలిటేటర్ రాజేష్, ప్రశాంత్, మరియు గ్రామ సర్పంచ్ నల్ల రాజు, ఉప సర్పంచ్ గైని నరేందర్ ,ఏఈఓ సాయిరాం, ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి, మరియు రైతులు గంగాధర్,శబరిష్ మరియు లీడ్ ఫార్మర్స్ పాల్గొన్నారు.

# మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సమక్షంలో సోమవారం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని మినీ సమావేశ మందిరంలో ఎన్నికల సంఘం నిబంధనలననుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఎన్నికలు నిర్వహించవలసి ఉన్న నాలుగు మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు మూడవ ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ మదిమోహన్, సీపీవో రఘునందన్ ఎస్వో శివకుమార్, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు ఉన్నారు.

# పరీక్ష అట్టల వితరణ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పడగల్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 48 మంది విద్యార్థులకు అదే పాఠశాలలో 2017 18 బ్యాచ్ 10వ తరగతి చదివినా విద్యార్థులు పరీక్షా అట్టలను సోమవారం వితరణ చేశారు. పరీక్ష అట్టల వితరణ చేసిన విద్యార్థులను హెచ్ఎం రామ్ చందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, రాహుల్, అజయ్, ఆనంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాల విద్యార్థికి రైజింగ్ స్టార్ అవార్డు

**సూర్య వేల్పూర్**



విశ్వం ఎడ్యుటెక్ అబాకస్ హైదరాబాద్ లోఆదివారం నిర్వహించినటువంటి రాష్ట్ర స్థాయిలో వేల్పూర్ మండలం కేంద్రం లోని కృష్ణవేణి హై స్కూల్ చెందిన కోమనపల్లి నిక్షిత ఐదవ తరగతి విద్యార్థి పాల్గొన్ని ఈ పోటీ సీనియర్ లెవెల్ 1 విజువలైజేషన్ విభాగంలో రైజింగ్ స్టార్ అవార్డు పొందినదినట్లు ప్రిన్సిపాల్ పిల్లమారి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణవేణి హై స్కూల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ పిల్లమారి, శ్రీనివాస్,కరస్పాండెంట్ నాగయ్య, భోజన్న,డైరెక్టర్న నరేష్, విద్యార్థిని అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ యూరియా బుకింగ్ విధానం

**సూర్య రెంజల్**

మండలంలోని రైతులు ఆన్ లైన్ యూరియా బుకింగ్ విధానాన్ని తెలుసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సిద్ధిరామేశ్వర్ తెలిపారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక పద్ధతులను, మార్పులను తెలుసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు స్మార్ట్ ఫోన్ లోని ప్లే స్టోర్ నుంచి యాప్ ను డౌన్లోడ్(నమోదు)చేసుకోవాలని, పట్టా పాసు బుక్కు లేదా ఆధార్ నెంబర్ తో పేరును సులభంగా నమోదు చేసుకోవచ్చన్నారు. రైతు భూమి విస్తీర్ణం ఆధారంగా ఏ పంటకు ఎన్ని యూరియా బస్తాలు అవసరం లభిస్తుందని తెలియటం జరుగుతుందని ఏవో తెలిపారు. ఆన్లైన్ విధానం ద్వారా ఎరువుల పంపిణీలలో పారదర్శకంగా ఏర్పడుతుందని, అక్రమాలకు పాల్పడకుండా ఉపయోగం జరుగుతుందన్నారు. ఎరువుల కోసం గంటల తరబడి క్యూలైన్లు ఉండవలసిన అవసరం లేకుండా, తమ మొబైల్ లో ఫోన్లోనే ఇంటి నుండి ఆన్లైన్ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. దీనిపై రైతులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు.

# అతిగా మద్యం తాగిన వాహనదారుడికి జైలు శిక్ష విధింపు

**సూర్య, బీర్కూర్**

అతిగా మద్యం తాగి వాహనాన్ని నడుపుతున్న ద్విచక్ర వాహనదారుడుకి బాన్సువాడ మెజిస్ట్రేట్ వాహనదారుడికి పదివేల రూపాయలు, ఒక నెల జైలు శిక్షణను విధించారు. బీర్కూర్ ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేస్తుండగా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సంతోష్ అనే వ్యక్తి మద్యం తాగి ద్విచక్ర వాహనంపై బీర్కూర్ గ్రామానికి వస్తుండగా పోలీసుల తనిఖీలలో బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహించగా వాహనదారుడు అతిగా మద్యం సేవించినట్టు తనిఖీలో వెల్లడైందని తెలిపారు. గతంలో కూడా అతిగా మద్యం తాగి నిందితుడు నాలుగుసార్లు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడడంతో నిందితుడిని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మహేందర్ తెలిపారు.

# ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని నల్లమడుగు గ్రామంలో గ్రామ సర్పంచ్ తహసీన్ షరీఫ్ ఉపాధి హామీ పనులు ప్రారంభించారు. సోమవారం గ్రామంలోని ప్లాంటేషన్ ప్రక్కన నున్న బందిరేవుకు పోయే ఫార్మేషన్ రోడ్డు పనులు ఉపాధి హామీ పనుల్లో భాగంగా చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఫార్మేషన్ రోడ్డును సక్రమంగా వేయాలని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు చందర్,కూలీలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని అయ్యపల్లి తాండలో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో నరేష్ పరిశీలించారు.సోమవారం ఉపాధి హామీ పనుల్లో భాగంగా తాండ శివారు ప్రాంతంలో చేపడుతున్న ఫిష్ పాండ్ పనులను పర్యవేక్షించారు.మస్టర్లు,పరిశీలించి కూలీలతో మాట్లాడారు.అయ్యపల్లి తండా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు.వీరి వెంట పంచాయతీ కార్యదర్శి భాగ్య,ఉపాది హామీ క్షేత్ర సహాయకుడు శివరాం,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# మోతే మత్స్య సహకార సంఘం అధ్యక్షుడుగా సత్యనారాయణ

**సూర్య ,లింగంపేట్**



మోతే మత్స్య సహకార సంఘం అధ్యక్షుడుగా గాదం సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం లింగంపేట్ మండలం లోని మోతే గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం,గ్రామ సర్పంచ్ వజీర్ సుజాత భాయ్ అశోక్ రావ్ ఆధ్వర్యంలో గ్రామ మత్స్య సహకార సంఘం ఎన్నికలను ఎన్నికల అధికారి శ్రీనివాస్ నిర్వహించా రు.గ్రామ గంగపుత్ర సంఘం సభ్యుల అభిప్రాయం మేరకు అధ్యక్షుడిగా గాదం సత్య నారాయణ, ఉపాధ్యక్షుడిగా గాదం ప్రవీణ్,కార్యదర్శిగా గాదం సాయికుమార్, డైరెక్టర్లు గాదం శ్రీకాంత్,పందిరి స్వామి,పందిరి చిన్న రాములు,పందిరి అశోక్, గాదం సాగర్,పందిరి బాలరాజులను ఏకగ్రీవముగా ఎన్నుకోవడం జరిగింది.నూతనంగా ఎన్నుకోబడిన మత్స్య సహకార సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు,సభ్యులను ఘనంగా శాలువలతో సత్కరించారు.ఈ ఎన్నికల నిర్వహణలో ఉప సర్పంచ్ పందిరి రవి,గంగపుత్రులు ఉన్నారు.

# ఎన్నికల ప్రచారం నిషేధం



## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**23 సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ముఖ్య సూచనలు కామారెడ్డి, ఎల్లారెడ్డి, బిచ్కుంద, బాన్సువాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరించి ఫిబ్రవరి 9 సాయంత్రం నుండి ప్రచారాలకు నిషేధం విధించినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు.

ప్రచారంపై నిషేధం ఫిబ్రవరి 9 సాయంత్రం 5.00 గంటల నుండి ఎన్నికల ముగిసే వరకు, నాలుగు మున్సిపాలిటీలలో ఏవైనా బహిరంగ ఎన్నికల ప్రచారాలు, సమావేశాలు, ఊరేగింపులు మానవీయంగా నిషేధించబడ్డాయి. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో ఎఫ్ఎస్టీ, ఎస్-ఎస్టీ, ఎంసిసి బృందాలు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండి కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలనీ కలెక్టర్ సూచించారు.

**- మద్యం, కల్లు దుకాణాల మూసివేత...**

మున్సిపల్ పోలింగ్ దృష్ట్యా, ఫిబ్రవరి 9 సాయంత్రం 5.00 గంటల నుండి 11వ తేదీ పోలింగ్ ముగిసే వరకు, మద్యం కల్లు దుకాణాలను మూసివేయాలని అలాగే, ఫిబ్రవరి 13న కౌంటింగ్ జరుగుతున్న సందర్భంగా మద్యం, కల్లు దుకాణాలు మూసివేయడం, డ్రై డే అమలు కొనసాగించడం తప్పనిసరి అని తెలిపారు.

**- ఓటింగ్ కోసం గుర్తింపు కార్డులు**

ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల సమయంలో, ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించడానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చినప్పుడు 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకెళ్ళాలని కలెక్టర్ సూచించారు. అందులో ముఖ్యమైనవి: ఓటర్ కార్డు ఆధార్ కార్డు ఉపాధి హామీ జాబ్ కార్డు ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్ / బ్యాంక్ పాస్‌బుక్ కార్మిక మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు డ్రైవింగ్ లైసెన్స్ పాన్ కార్డు లేబర్ గుర్తింపు కార్డు ఇండియన్ పాస్‌పోర్ట్ ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్ కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ గుర్తింపు కార్డు ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు దివ్యాంగుల గుర్తింపు కార్డు తదితరాలు.ప్రతి ఓటరు తన ఓటు హక్కును వినియోగించి, ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్

**26 సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ , ఎస్ ఎస్ కె కేంద్రం జిజిహెచ్ కామారెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని రెడ్డి పేట గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ నాగులపల్లి రాజేందర్ హాజరై గ్రామస్తులు అందరికీ కూడా వైద్య సేవల గురించి వివరించి జరిగింది.డాక్టర్ స్నేహ అందరికీ హెచ్ఐవి హెచ్ బి ఎస్ ఏజీ హెచ్సివి ఆర్పిఎస్ ఎంపీ డెంగ్యూ యూ,ఈ/ సింపోలిస్ 1097 చెస్ట్ ఎక్స్ రె సేవల గురించి వివరించి అవసరమైన వారికి పరీక్షలు చేయడం జరిగింది. దీనిలో భాగంగా సుమారుగా గ్రామంలో ఎక్స్ రే లు 70 మందికి రక్త పరీక్షలు 164 మందికి నిర్వహించి వారికి రిపోర్టులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి రెడ్డి పేట, రామారెడ్డి మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ వేణుమాధవ్, డాక్టర్ సురేష్, ఏ ఆర్ టి సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వీరందరూ గ్రామంలోని ప్రజలకు వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని పైన తెలిపిన టెస్టులని వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి తరపున డిపిఎం సురేందర్ రెడ్డి, సిఎస్‌ఓ, నవీన్ కుమార్, ఎన్ ఎ సి పి కౌన్సిలర్ నాగరాజు, శేఖర్, మెహరాజ్, ఐ ఆర్ జి ఓ ఆర్ డబ్ల్యు లు కృష్ణమూర్తి, శ్వేత ఎం పి హెచ్ ఎ లు భువనేశ్వరి, రాణి, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, X-RAY టెక్నీషియన్లు దత్తాద్రి, సరోజ, ఎస్ టి ఎస్ శ్యాం కుమార్ వీడీసీ అధ్యక్షులు లక్కాకుల నరసింహులు, వార్డు సభ్యులు అశ్వక్, ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## కాంగ్రెస్ పార్టీ తోటి అభివృద్ధి సాధ్యం

### -టిపిసిసి జనరల్ సెక్రెటరీ

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన తోటి అభివృద్ధి సాధ్యమవుతు ందని, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలో 26వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పద్మరామ్ కుమార్ గౌడ్ కు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభి వృద్ధి పనులను స్థానికులకు వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రోడ్డుపై ఏరులై పారుతున్న మురికి నీరు

**సూర్య రెంజల్**



మురికి నీరు రోడ్డుపై ఏరులై పారుతూ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారొతుంది. రెంజల్ మండలంలోని పేపర్ మిల్ గ్రామపంచాయతీ పరిధిలో గల పలు వార్డులలో సీసీ డ్రైనేజీలు లేకపోవడంతో మురికి నీరు రోడ్డుపై ఏరులై పారుతూ ప్రవహిస్తుంది. మురికి నీరు రోడ్డుపై పారడంతో దోమల బెడద ఎక్కువ కావడంతో, అనారోగ్యాల బారిన పడుతున్నామని పలు కాలనీ ప్రజలు వాపోయారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, స్థానిక అధికారులు స్పందించి డ్రైనేజీల నిర్మాణం మరియు దోమల బెడద నుండి ప్రజలను రక్షించాలని కోరుతున్నారు.

# ప్రచారాలకు తెర

## -ప్రలోభాలు షురూ - ఇప్పటివరకు ఓలెక్క -ఇకపై మరో లెక్క - సిద్ధమైన అభ్యర్థులు

## - ఓటర్ల ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థుల ఎత్తుగడలు - ఓటింగుకు మరో నలభై ఎనిమిది గంటలే గడువు

**27 సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల్లో మొదటి అంకం ముగిసినట్లుంది. అభ్యర్థుల ప్రచారాల పర్వం సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ముగియడంతో ఇక అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రలోభాలకు తెర లేపారు. కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి మున్సిపాలిటీలో 49 వార్డులు, బాన్సువాడలో 19 వార్డులు, ఎల్లారెడ్డి, బిచ్కుంద మున్సిపాలిటీలలో 12 వార్డులు చొప్పున ఉన్నాయి. ఆయా వార్డుల్లో కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి పార్టీలతోపాటు రాజ్యాధికార పార్టీ తీన్మార్ మల్లన్న కు సంబంధించిన అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పవన్ కళ్యాణ్ పార్టీ అభ్యర్థులు పాటు ఎంఐఎం పార్టీ అభ్యర్థులు, ఆప్ పార్టీ అభ్యర్థులు తోపాటు ఇండిపెండెంట్ లు పోటీలో ఉన్నారు. నామినేషన్లపర్వం ముగి యడంతో అభ్యర్థులు ప్రచారపర్వం మొదలు పెట్టారు. ఆయా పార్టీలకు చెందిన నేతలు అభ్యర్థుల తరఫున ప్రచారము నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ మంత్రి సీతక్క,రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బిచ్కుందలో ప్రచారాలు అభ్యర్థులకు మద్దతుగా నిర్వహించారు. తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అధికార పార్టీ తమదే కాబట్టి అభివృద్ధికి ప్రత్యేక నిధులు వస్తాయని వాస్తాయని పట్టణాల్లో ప్రధాన డ్రైనేజీలు, సిసి రోడ్లు, నిర్మాణాలు చేపట్టడంతో పాటు ప్రభుత్వ పథకాలను కూడా అందజేస్తామని హామీలు కురిపించారు. బిఆర్ఎస్ పార్టీ తరపున టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బాన్సువాడ ఎల్లారెడ్డి, బిచ్కుంద లో పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి, కేంద్రమంత్రి తోపాటు మాజీ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రచారం నిర్వహించారు. బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్నర్ మీటింగులు పెట్టి హోటలను చైతన్యవంతం చేశారు. సోమవారం 9వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు ప్రచారపర్వం ముగిసింది. రాజ్యాధికార పార్టీ తరపున ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పార్టీ అభ్యర్థుల తరపున కామారెడ్డిలో ప్రచారం చేశారు.



**రెండు రోజులే అభ్యర్థులకు కీలకం**

మున్సిపల్ పట్టణాల్లో పోటీ చేస్తున్న అధికార పార్టీ కాంగ్రెస్ ప్రతిపక్ష పార్టీలైన బిఆర్ఎస్, బిజెపి, లతోపాటు రాజ్యాధికార పార్టీ, పవన్ కళ్యాణ్ పార్టీ, ఎంఐఎం పార్టీల అభ్యర్థులతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు ప్రచారం నిర్వహించారు. ప్రచార పర్వం ముగియడంతో మిగిలిన రెండు రోజులు అభ్యర్థులకు కీలకంగా మారాయి. ఓటర్లను ఆకట్టుకునేందుకు విందు లు, మందు, డబ్బులు ఏరా చూపుతున్నారు. పార్టీల అభ్యర్థులకు అధిష్టానం మద్యం డబ్బులు సరఫరా చేసే అవకాశాలు ఉన్నాయి. పార్టీల నేతలు ఓటర్లకు మద్యం పంపిణీ చేసేందుకు సిద్ధమయ్యారు. అభ్యర్థుల గెలుపు కోసం ఓటర్లకు మద్యం, డబ్బులు, ఇతర గిఫ్ట్ ఐటమ్ లు ఇచ్చి ప్రలోభాలకు తెరలేపనున్నారు. ఒక్కొక్క ఓటుకు 500 నుంచి 5000 వరకు ఇతర ప్రాంతాలలో ఉన్న ఓటర్లకు రానుపోను ఖర్చులతో పాటు ఓటుకు ఎంతో కొంత డబ్బులు ఇస్తూ ఓటింగ్కు రావాలని అభ్యర్థిస్తున్నారు

**గెలిపే లక్ష్యంగా అభ్యర్థుల హంగామా**

మున్సిపల్ అభ్యర్థులు పోటీ చేస్తున్న అభ్యర్థులు ఈసారి మున్సిపల్ లో కాలు మోపాలని ఉద్దేశంతో పలువురు అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నారు. అభ్యర్థులతో పాటు వారి బంధువులు, అనుచరులు వార్డులలో తిరుగుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ప్రచార పర్వం ముగియడంతో మద్యం, డబ్బులు హోటల్లు ప్రలోభాలకు గురి చేసేందుకు



ఆయా పార్టీల నేతలతో పాటు కొందరు ఇండిపెండెంట్ అభ్యర్థులు సైతం ఓటర్లకు ప్రలోభాల ఆశలు రేకెత్తిస్తున్నారు.

**ఓటింగ్కు 48 గంట లే గడు వు**

మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ లో భాగంగా నామినేషన్లు, స్క్రూటింగ్, పార్టీ బి ఫామ్ లు, వంటి కా వాటితో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు సైతం పోటీలో నిలబడ్డ వారు గత వారం రోజులుగా ప్రచారాలు చేస్తూ ఓటర్లను ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారాలపర్వం ముగియడంతో ఇక 48 గంటలే పోలింగ్కు గడువు ఉండడంతో ప్రలోభాలు కు తెర లేపారు. సోమ, మంగళవారం ఓటర్లను రా ప్రలోభాలకు గురిచేసి ఓట్లు తమ ఖాతాలో వేసుకునేందుకు అభ్యర్థులు నాన తండాలు పడుతున్నారు.

**ఇతర ప్రాంతాలలో ఉన్న వారి ఓట్లే కీలకం**

మునిసిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న వారి ఓట్లు తమ వార్డుల్లో ఉండడంతో వారిని రప్పించి తమకు అనుకూలంగా ఓటు వేయించుకోవాలని పలువురు అభ్యర్థులు వారి వివరాలను సేకరించి వారిని తమ పట్టణానికి వచ్చి ఓటు వేసి వెళ్లేలా అభ్యర్థులు వారిని వారికి తెలిసిన వారితో మాట్లాడించి ఓటింగ్ రోజు ఓటింగ్లో పాల్గొని తమకు అనుకూలంగా ఓటు వేసేలా ఎత్తుగడలు వేస్తున్నారు. వారికి ప్రలోభాల లకు కూడా వెనకాడడం లేదు. కావాల్సిందంతా ఓటు మాత్రమేనని తమ గెలుపు ఓటుతోనే సాధ్యమని అభ్యర్థులు భావిస్తున్నారు.

**మూడు పార్టీలు ప్రతిష్టాత్మకమ్**

మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు గెలిపించుకునేందుకు ప్రధాన పార్టీలైన అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతి పక్ష పార్టీలైన బి ఆర్ ఎస్, బిజెపి పార్టీల నేతలు తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. ఓటర్లకు నచ్చచెప్పి తమ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది గుండు సున్నా.. ఒక్క అభివృద్ధి చేయని కాంగ్రెస్కు ఓటు వేయద్దు...

**- రూ.200 ఉన్న పెన్షన్ పెంచి రూ.2000 రూపాయలు ఇచ్చిన మా బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వేయండి**

**-నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల...**

**సూర్య, ఇందూరు**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మిర్చి కాంపౌండ్ మార్వాడి గల్లీ 34వ డివిజన్లో కార్పొరేటర్ అభ్యర్థి నీతా అర్జున్ రాథోడ్ మద్దతుగా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల హాజరై మాట్లాడుతూ...రెండున్నర సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి చేసింది ఏమీ లేదు. ఏమి చేసిందో చెప్పండి. బిజెపి ఎమ్మెల్యేగా ఉండి రెండు సంవత్సరాలు ఏ అభివృద్ధి పనులు చేశావో ప్రజలకు చెప్పాలి. బస్తీల్లో కరెంటు పోయి చీకటి అయితే. చందాలు వేసుకొని బల్బులు కొనుక్కోమని చెప్తున్నారు. ఇందుకేనా మీకు ఓటు వేసింది. ప్రజలు నిన్ను నమ్మి ఓటు వేసినందుకు. కచ్చితంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం మీకు ఉంది అర్బన్ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 200 పెన్షన్ నుంచి



రూ. 2000 పెన్షన్ చేస్తే.. రేవంత్ రెడ్డి రూ. 4000 పెన్షన్ ఇస్తానని చెప్పి నమ్మించి మోసం చేసి ఓట్లు దండుకున్నారు. అర్బన్ ఎమ్మెల్యేగా గెలిచి ఒక్క అభివృద్ధి పని చేయకుండా మా ప్రభుత్వం అధికారంలో లేదని చెప్తున్నావు. మరి మేయర్ గెలిస్తే అధికారం ఎలా వస్తుంది. నిజామాబాద్ నగరంలో నూతన కలెక్టరేట్, ఐటీ హబ్, మున్సిపల్ భవనం నిర్మించింది బిఆర్ఎస్ ప్రభుత్వమే ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తానని చెప్పి మోసం చేసిన రేవంత్ రెడ్డికి ఓటు వేస్తారా.. కళ్యాణ లక్ష్మి రూ. లక్ష 116 చెక్కు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం వాటితో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పింది మీకు ఇచ్చినారా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలా ఓటు వేస్తారు. ఐదు సంవత్సరాల్లో నష్టపోయిన అభివృద్ధిని మళ్లీ మన ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి చేసుకుందాం. రెండున్నర సంవత్సరాల్లో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. నగరంలో ప్రతి గల్లీలో ప్రతి రోడ్డు వేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే.. వాళ్లు ఒక్క రోడ్డు కూడా వేసింది లేదు. 34 వ డివిజన్ అభ్యర్థి నీతా అర్జున్ రాథోడ్ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించండి. ఈ కార్యక్రమంలో ఎట్టం మహేష్, అరుణ్, అనిల్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణంతో పాటు బిచ్కుందలో పోలీసుల భారీ 'ఫ్లాగ్ మార్చ్' - నిర్భయంగా ఓటు వేయండి!

**- నిష్పక్షపాత ఎన్నికలే ధ్యేయం: కామారెడ్డిలో పోలీసుల కట్టుదిట్టమైన భద్రత!**

**- ప్రచార గడువు ముగిసిన తర్వాత ప్రచారం నిషేధం - నిశ్శబ్ద కాలం తప్పక అమలు**

**- సమస్యాత్మక కేంద్రాల్లో సీసీ కెమెరాల ద్వారా పరిశీలన - ప్రలోభాలకు గురికావద్దు.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర**

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలో అధికారులు, పోలీసు సిబ్బందితో కలిసి భారీ 'ఫ్లాగ్ మార్చ్' నిర్వహించారు. పట్టణంలోని శిశుమందిర్ స్కూల్ నుండి ప్రారంభమైన ఈ కవాతు న్యూ బస్ స్టాండ్, నిజాంసాగర్ రోడ్, బడా మసీద్, పాన్ చౌరస్తా, డెయిలీ మార్కెట్, బాంబే క్లాత్ స్టోర్, రైల్వే స్టేషన్ మరియు సిరిసిల్ల రోడ్డు మీదుగా రాజీవ్ పార్క్ వరకు కొనసాగింది. అదేవిధంగా, బాన్సువాడ డిఎస్పీ ఆధ్వర్యంలో బిచ్కుంద మండల కేంద్రంలో కూడా పోలీసు బలగాలతో భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఎన్నికల వేళ ప్రజల్లో మరింత భద్రతాభావం పెంపొందించడం, నమ్మకాన్ని కలిగించడం మరియు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందనే సందేశాన్ని ఇవ్వడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా



జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు పూర్తిగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించబడతాయని, ప్రజలు పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం మరియు పోలీసులకు అందించే సహకారం అత్యంత కీలకమని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఎన్నికల నిబంధనల గురించి వివరిస్తూ, నేటి సాయంత్రం 5 గంటలతో ప్రచార గడువు ముగిసిందని ఆ తర్వాత అభ్యర్థులు లేదా మద్దతుదారులు ఎవరైనా ప్రచారం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది . సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు కీలక ప్రాంతాలు నిరంతరం సీసీ కెమెరాల నిఘాలో ఉంటాయని, ప్రతి కదలికను కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తామని ఎస్పీ పేర్కొన్నారు. ఏ చిన్న అవాంఛనీయ ఘటన జరగకుండా ముందస్తుగా అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. చివరగా, ఓటర్లు మద్యం, డబ్బు, బహుమతులు వంటి ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని, అటువంటి సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు లేదా అసత్య ప్రచారాలు చేయవద్దని, శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని విజ్ఞప్తి చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిసి, ఫలితాలు వెల్లడయ్యే వరకు పోలీసు యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని జిల్లా ఎస్పీప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ భారీ ఫ్లాగ్ మార్చ్‌లో అదనపు కలెక్టర్ విక్టర్, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఆర్డీఓ, ఎస్హెచ్ఓ నరహరి, రూరల్ సీఐ రామన్, వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్సైలు మరియు రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అదేవిధంగా, బిచ్కుందలో జరిగిన కవాతులో బాన్సువాడ డిఎస్పీ శ్రీ విట్టల్ రెడ్డి గారు, సబ్ డివిజన్ సీఐలు, ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# పాఠశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**సూర్య, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ ప్రాథమిక పాఠశాలను సోమవారం అడిషనల్ కలెక్టర్ మరియు జిల్లా విద్యాధికారి కరీంనగర్ అశ్విని తానాజీ వాకడే సందర్శించారు. మూడవ తరగతి విద్యార్థుల ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ సామర్థ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులు ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ సామర్థ్యాలు సాధించేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలోని నాలుగవ తరగతి మరియు ఒకటవ తరగతి విద్యార్థులను తెలుగు విషయంలో పఠన నైపుణ్యాలను ప్రత్యక్షంగా



పరీక్షించారు. పాఠశాలలోని మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించి, విద్యార్థులకు తప్పకుండా మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో గల అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి వివిధ రికార్డులు, పిల్లల సామర్థ్యాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వి. శ్రీనివాస్, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు వి. రవీందర్, సిపిడిఓ శ్రీలత పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవానికి జీఎం మధుసూదన్ కి ఆహ్వానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవానికి ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్ ని మర్యాదపూర్వకంగా కలవచర్ల సర్పంచ్, ఆలయ కమిటీ చైర్మన్ రేండ్ల శారదకుమారస్వామి ఆహ్వానించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో ఆలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సర్పంచ్, ఆలయ కమిటీ చైర్మన్ రేండ్ల శారద కుమారస్వామి ని జీఎం సుంకర మధుసూదన్ అభినందించారు.

# సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన

**సూర్య, రాయికల్**




జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశా ల మేరకు రాయికల్ పట్టణం లోని జిల్లా పరిషత్ స్కూల్ నందు పోలీస్ కళాబృందం వారు సైబర్ క్రైమ్, గంజాయి నిర్మూలన, షీ టీమ్, మానవ అక్రమ రవాణా, సైబర్ మోసాలు, నివారణ పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన, కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాబృందం సభ్యులు పాటలు పాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయి నష్టైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని, యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రాఘవులు, రవీందర్, అలీ, రాజా, గంగ జమున, సత్యనారాయణ, నాగరాజు, పద్మజ, తిరుమల, వనిత శ్రీకాంత్, గంగాధర్, పోలీస్ సిబ్బంది పూజిత, కమల్, రమేష్, సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# బంకర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**-డైరెక్టర్ మోకాళ్ళ తిరుమలరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ లోని సిహెచ్ పి లో నూతనంగా నిర్మిస్తున్న బంకర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డైరెక్టర్ (ఈఅండ్ ఏం) మోకాళ్ళ తిరుమల రావు అన్నారు. ఆర్జీ-2 డివిజన్ సిహెచ్ పి లో డైరెక్టర్ (ఈఅండ్ఏం)మోకాళ్ళ తిరుమలరావు సోమవారం ఆర్జీ-2 జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య తో కలిసి నూతనంగా నిర్మిస్తున్న 5 ఏంటిపిఎ బంకర్లను, వాటికి సంబంధించిన ఫీడర్లను, బెల్ట్ ద్వారా బొగ్గు సరఫరా జరగడానికి నిర్మితమవుతున్న పనులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్ లను జరుగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు సూచనలు చేసి త్వరితగతిన పనులు రక్షణతో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం మాలోత్ రాముడు, ఎజిఎం(ఈఅండ్ఏం)సుజన్ మెహ్రా, సిహెచ్ పి ఇంజనీర్ శ్రీనివాస్, గబేలా, సివిల్ ఎస్ఈ బాలరాజు, వినాయక్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్, జూనియర్ ఇన్ స్పెక్టర్ పిపి రాజయ్య, షిఫ్ట్ జమేదార్ శ్రీనివాస్, ఇంటెలిజెన్స్ గార్డ్ మహబూబ్ అలీ, పాల్గొన్నారు.